TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరువయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440




RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 సంచిక : 73 | 3- 6 - 2024 సోమవారం | పేజీలు : 6 | వెల.4/-



# మూడు జోన్లుగా తెలంగాణ

## అభివృద్ధిలో మరింత దూకుడు

కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టామని సీఎం రేవంత్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నాం ఆవిష్కరిస్తామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారు. కాగా, మూసీ సుందరీకరణ పథకం ద్వారా వెయ్యి కోట్లతో పరివాహక ప్రాంతం ఉపాధి కల్పన జోన్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్థిక క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే అభివృద్ధిలో రాజీలేని కృషి చేస్తామని.. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

- అర్బన్, సబ్ అర్బన్, రూరల్ తెలంగాణగా ఏర్పాటు
- గ్రీన్ తెలంగాణ కోసం వేగవంతమైన చర్యలు
- రైతన్నలను రాజును చేయడమే లక్ష్యం
- 69 లక్షల మంది అన్నదాతలకు ఆర్థిక సాయం
- ₹ 7,500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం
- మూసీ నది సుందరీకరణకు ప్రత్యేక ఫండ్స్
- ప్రత్యేకంగా వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్తాం
- రాష్ట్రంలో డ్రగ్స్ అన్న మాట వినిపించొద్దు
- టీ న్యాబ్ టీమ్‌కు అన్ని అధికారులు ఇచ్చాం
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల్లో సీఎం రేవంత్
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు



### జయజయహే తెలంగాణ గీతం జాతికి అంకితం

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ అనే గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి జాతికి అంకితం చేశారు. ఈ గీతాన్ని అందెశ్రీ రచన చేయగా, సినీ సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి స్వరపరిచారు.

# పల్నాడులో స్ట్రిక్ట్ రూల్స్

## మూడు రోజులపాటు బిజినెస్‌లన్నీ బంద్



- ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆంక్షలు
- అయిదో తేదీ దాకా బంద్ పాటించాలన్న పోలీసులు
- ఎజెంట్లకు బ్రీత్ అనలైజర్ టెస్టులు
- డ్రింక్ చేసి వస్తే తాట తీస్తామన్న ఎస్పీ మలికా గర్గ్
- కౌంటింగ్ కోసం ఫుల్ ప్రొటెక్షన్ ఏర్పాటు చేసినట్టు వెల్లడి

ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పల్నాడు జిల్లాలో స్ట్రిక్ట్ రూల్స్ అమల్లో ఉంటాయని ఎస్పీ మలిక గర్గ్ అన్నారు. మూడు రోజులపాటు అన్ని రకాల బిజినెస్‌లు బంద్ చేయిస్తున్నట్టు తెలిపారు.అంతే కాకుండా పోలింగ్ ఏజెంట్లకు బ్రీత్ ఎనలైజర్ టెస్టులు చేసిన తర్వాతే కౌంటింగ్ సెంటర్‌లోకి అనుమతిస్తామని తెలిపారు.. ఇక.. డ్రింక్ చేసి వచ్చిన వారు ఊచలు లెక్కపెట్టాల్సిందిగా పోలీసులు సీరియస్‌గా హెచ్చరికలు జారీ చేశారు.

### పెద్ద ఎత్తున బందోబస్తు

ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పల్నాడులో ఆదివారం నుంచి ఈ నెల అయిదో తేదీ వరకు వ్యాపారాలు బంద్ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. కౌంటింగ్ రోజున నరసరావుపేటను భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రీత్ ఎనలైజర్ అనంతరమే ఏజెంట్లను కౌంటింగ్ హాల్‌లోకి అనుమతి ఇవ్వనున్నట్టు తెలిపారు. రాజకీయ ఏజెంట్లకు మద్యం పరీక్షలు నిర్వహిస్తామని, పాజిటివ్ వచ్చిన వారిని హాల్లోకి అనుమతించబోమని పల్నాడు ఎస్పీ మాలిక గార్గ్ స్పష్టం చేశారు. ఏజెంట్లు జూన్ 3 నుంచి మద్యానికి దూరంగా ఉండాలన్నారు. మూడు వేల మంది పోలీసులతో పల్నాడులో భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లాడ్జిలు, కళ్యాణ మండపాలను సైతం మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలో ముగ్గురు ఎస్పీ స్థాయి అధికారులు, నలుగురు అడిషనల్ ఎస్పీలు, ఏడుగురు డిఎస్పీల మఖాం వేయనున్నారు. పల్నాడు జిల్లాలో 144 సెక్షన్ కొనసాగుతోంది. కౌంటింగ్ సమయంలో చిన్నపాటి ఘర్షణలకు పాల్పడినా , రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# బీఆర్ఎస్‌కు ఊరట

## మహబూబ్‌నగర్ స్థానిక ఎమ్మెల్సీ సొంతం



- ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ విజయం
- తిరిగి తన స్థానాన్ని నిలబెట్టుకున్న గులాబీ పార్టీ
- అభినందించిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి
- పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలు

మహబూబ్‌నగర్స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి బీఆర్ఎస్‌కు ఫలితం సానుకూలంగా రావడం ఊరటనిచ్చింది. తమ ఉనికిని ప్రశ్నిస్తున్న పార్టీలకు ఈ ఫలితమే సమాధానం అంటున్నారు గులాబీ పార్టీ నేతలు.కాగా,మార్చి28నస్థానిక సంస్థల ఎమ్మెల్సీకి ఉప ఎన్నిక జరిగింది. ఆదివారం ఉదయం ఓట్లను లెక్కించారు. ఈ క్రమంలో నవీన్ కుమార్ రెడ్డి మొదటి ప్రాధాన్య ఓట్లతోనే విజయకేతం ఎగుర వేశారు.

### 111 ఓట్ల మెజారిటీ..

తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిపై బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ 111 ఓట్ల మెజారిటీ సాధించారు. మొత్తం 1,437 ఓట్లు పోలవగా, బీఆర్ఎస్‌కు 763, కాంగ్రెస్‌కు 652,స్వతంత్ర అభ్యర్థికి ఒక ఓటు చొప్పున వచ్చాయి. మరో 21 ఓట్లు చెల్లలేదు. నవీన్‌కుమార్ విజయంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నవీన్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విజేతకు బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,పార్టీ ముఖ్యనేత హరీశ్‌రావు శుభాకాంక్షలు చెప్పారు. ఈసీటునుతిరిగితమఖాతాలోవేసుకునికార్యకర్తల్లోబీఆర్ఎస్ ఉత్సాహం నింపింది.



## 12 కేజీ ల గంటను విరాళంగా అందజేసిన శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు బొబ్బిలి.మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో



**రాజేంద్ర నగర్ /, జూన్ 02(మన సాక్షి గొంతుక )** ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సభ్యులు స్పష్టం చేశారు. శంషాబాద్ పాత పోలీస్ స్టేషన్ గొల్లపల్లి రోడ్డు లో వై ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 12 కేజీల గంటను ఆలయ అభివృద్ధికి విరాళంగా అందజేశారు.దీంతో ఆలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి సత్కరించారు. ఆలయాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దేందుకు మరింతమంది దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. దేవాలయాలు ఆధ్యాత్మికత తో అందర్నీ సన్మార్గంలో నడిపిస్తుందని అలాంటి ఆలయాలకు మౌలిక వసతుల కల్పన కొరత ఏర్పడకుండా మానవత దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలి బొట్టు రాము ముదిరాజ్, బొబ్బిలి. దీపక్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, రోగులకు పండ్లు పంపిణీ



**ఘట్కేసర్ 2 జూన్ (మన సాక్షి గొంతుక)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పదేళ్ల పండుగ కార్యక్రమంలో భాగంగా ఘట్కేసర్ లోని, ప్రభుత్వ ఆసుపత్రిలో, రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ కొట్టయా నాయక్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పైలట్ బద్రు నాయక్, టెక్నీషియన్ రమేష్ నాయక్ మరియు ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం...




**చర్ల,జూన్2 , మన సాక్షి గొంతుక:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ చర్ల లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని తెలంగాణ మలిఉద్యమ నాయకురాలు బీర జయమ్మ ఎగురవేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకురాలు బీర జయమ్మను స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ఊరు వాడ ఘనంగా దశాబ్ది దినోత్సవ వేడుకలు

### కార్యాలయాలపై జాతీయ పతకాల ఆవిష్కరణ

**మనసాక్షి జూన్ 2:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవ వేడుకలు మాడ్గుల మండలం లోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. స్వరాష్ట్ర వేడకలకు కార్యాలయాలను శోభాయమానంగా అలంకకరించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అదికారులు, వివిద పార్టీ నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మాడ్గుల, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల పరిధిలో ఆది వారం జాతీయ జెండాల ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, మండల పరిషత్, తహాసీల్దార్, గ్రామ పంచాయితీ, పోలీస్ స్టేషన్లో . అన్ని గ్రామ పంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలపై రాష్ట్ర ఆవిర్భావ దినం సందర్భంగా అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు. మాడ్గుల మండలం నల్లవారి పల్లి గ్రామం లో పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి మహేష్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు మహాముద బేగం, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జీవిత,అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పద్మ,నాయకులు మారుపాకుల సత్యనారాయణ, కనుగుల సత్యం, కలకొండ రాజేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




మాడ్గుల మండలం నల్లవారి పల్లి పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న పంచాయతీ కార్యదర్శి మహేష్



మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ



అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళులు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భా వేడుకలు....



పోచన్నపేట గ్రామంలో జండా ఆవిష్కరణలో..



గోపాల్ నగర్ గ్రామంలో జెండావిష్కరణ



పడమటి కేశపురం గ్రామంలో జెండా ఆవిష్కరణ

## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు

### బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు , బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను, పట్టణ అధ్యక్షుడు మహాత్మ చారి, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులతోకలిసిఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణాలు అర్పించిన ఉద్యమ కారులను, స్థూపం వద్ద స్మరించుకున్నారు. మండల అధ్యక్షుడి ఆదేశాల మేరకు పోచన్నపేట గ్రామంలో ఆకిరెడ్డి శ్రీధర్, పడమటికేశవాపూర్ గ్రామంలో చల్లా సంతోష్ రెడ్డి, పలు గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా , మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తల్లీ శ్రీమతి సోనియా గాంధీ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ లలో 5 గ్యారంటీ లు అమలు , చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధిపైఎంతచిత్తశుద్ధిఉందో ,నిరూపించుకుందన్నారు .అకాల వర్షాల కారణంగా దెబ్బ తిన్న పంట పొలాలకు ఎకరాకు 10 వేల నష్ట పరిహారం ఇచ్చి తడిచిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి మాది రైతు ప్రభుత్వం అని నిరూపించుకున్నాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 34 వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చినం గ్రూపు 1 గ్రూప్ 2 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి రాష్ట్రములో ఖాళీగా ఉన్న 12 వేల టీచర్ ఉద్యోగాలు చేపట్టబోతున్నం. ప్రగతి భవన్ కంచెలు తొలగించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తున్నాం ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని రాబోయే రోజుల్లో ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముందుకు వెళ్తున్నాం అని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పుష్ప బాలకిషన్, జంగిటి విద్యనాథ్ గిద్దెల రమేష్, చెరుకూరి శ్రీనివాస్, ఎద్దు హరీష్, నర్ర మహేందర్ రెడ్డి, దిడిగా రమేష్, దేవరకొండ రమేష్, గంగారబోయిన మహేందర్, ఎద్దు నాగయ్య, వల్లాల సత్యనారాయణ, చింతల కరుణాకర్ ,గంగరబోయిన ఐలయ్య, పోచన్నపేట గ్రామంలో నల్ల మహేందర్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు


**మన సాక్షి గొంతుక న్యూస్‌గండీడ్ జూన్ 2**



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండాను పంచాయితీ కార్యదర్శి రమేష్. స్పెషలాఫీసర్ ఎగురవేసి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమిష్టి కృషితో ఎంతోమంది విద్యార్థుల అమరవీరుల ప్రాణత్యాగమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని వారు కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు పది సంవత్సరాల వేడుకలు జరుపుకొని పదకొండవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ అభివృద్ధి పథంలో ప్రజా పాలనలో ముందుకు పోవాలని అందుకు ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తూ గ్రామాల అభివృద్ధికీ సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి. రఘురాం రెడ్డి. భగవంతు రెడ్డి. రిటైర్డ్ టీచర్ మల్లప్ప. ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి. గాజుల కృష్ణయ్య. గాజుల చెన్నప్ప. పిట్ల శ్రీనివాస్. గాజుల అంజి. బోయిని అంజయ్య. భీమయ్య గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్**



**రాజేంద్ర నగర్ /జూన్ 02(మన సాక్షి గొంతుక )**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను టిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. లోని భారాస రాష్ట్ర కార్యాలయం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పాల్గొన్న,శంషాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్, రూరల్ అధ్యక్షులు చంద్రారెడ్డి,జడ్పిటిసి తన్విరాజ్ ముదిరాజ్, పిఎసిఎస్ ఎక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్ కౌన్సిలర్లు కే శ్రీనివాస్ ప్రసాద్, హనుమంతు, శ్రీకాంత్ గౌడ్, మరియు పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు....

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి...

**మన సాక్షి/గొంతుకా /కుకట్పల్లి ప్రతినిధి విఠల్...**



ఈరోజు భారత జనతా పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి డివిజన్ ఓబిసి మోర్చా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు పాలమూరు భాస్కర్ గౌడ్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి. మరియు పర్వతాల్ యాదవ్ యువ మోర్చా రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్,డివిజన్ ఓబీసీ మోర్చా డివిజన్ ఉపాధ్యక్షులు సుధాకర్, తదితర నాయకులు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట 2003-2004 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం 20 సంవత్సరాలు అయిన సందర్భంలో భువనగిరి ఎల్లమ్మ దగ్గర నిర్వహించారు అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల జీవితం లో జరిగిన మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకోవడం జరిగిందని బచ్చన్నపేట మండల పరిధిలోని పోచన్నపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 2003-2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2003-2004 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలాగేపాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. 20 సంవత్సరాల తర్వాత పాఠశాలలో తమతో పాటు చదివిన విద్యార్థులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ మధుర కార్యక్రమంలో పిన్నింటి స్వప్న,మామిడి సురేష్, పోతుల శోభ,జూకంటి గణేష్,ఆకుల వెంకటేష్, కానుగంటి వెంకటేష్,ముదాం తిరుమల్, సిహెచ్ సుమన్,పరమేశ్వరి,కవిత,ఉమ రాణి,రమేష్,సిద్ధిరములు,తదితర తోటి స్నేహితులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు...

**శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వరరావు.**

**మనసాక్షి/గొంతుక/కూకట్పల్లి ప్రతినిధి విఠల్...**

శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి డివిజన్ పరిధిలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం,దశాబ్ది వేడుకల్లో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గం లోని ముసాపేట డివిజన్ జి హెచ్ ఎం సి కార్యాలయం వద్ద,కూకట్పల్లి డివిజన్ దయార్ గూడ లో కూకట్పల్లి నియోజక వర్గ ఇన్చార్జి శ్రీ బండి రమేష్,మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం,కూకట్పల్లి డివిజన్ హనుమాన్ నగర్, వెంకటేశ్వర నగర్,లలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జగదీష్ గౌడ్.కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు(%+ు=% )... సోనియమ్మ రాష్ట్రాన్ని ఇచ్చి పది సంవత్సరాలు అయిన సందర్భంగా దశాబ్ది ముగింపు ఉత్సవాలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.





## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గజ్వేల్,మర్కుక్,జూన్02,మనసాక్షి గొంతుక**



మర్కుక్ మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో స్వరాష్ట్రం సాధించుకొని నేటికీ పది సంవత్సరాలు పూర్తవడంతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలోని పార్టీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ అధ్యక్షులు వివిధ బిఆర్ఎస్ ముఖ్య నేతలు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని 2014 జూన్ రెండవ తేదీన ఆ కల సహకారమైందని అన్నారు. ఈ స్వరాష్ట్రం వెనుక ఎందరో మహనీయుల పోరాటం ఉందని అందులో శ్రీకాంత్ చారి లాంటి యువకుల ప్రాణత్యాగం ఆత్మబలిదానాలు ఉన్నాయని గుర్తు చేశారు. సాధించుకున్న స్వరాష్ట్రంలో తెలంగాణ పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని వందేళ్ల అభివృద్ధి చేసి చూపించారని అన్నారు. తెలంగాణను దేశంలోనే రాష్ట్రాలన్నింటిలో ఉన్నత స్థానంలో నిలిపిన ఘనత మన కేసీఆర్ ది అని అన్నారు. రైతుల గురించి పేదింటి ఆడ బిడ్డల గురించి ఆలోచించే ఏకైక పార్టీ మన బి ఆర్ ఎస్ పార్టీ అని మరోసారి మండల ప్రజలకు గుర్తు చేశారు. ఎంపీపీ పండు గౌడ్, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,ఎంపీటీసల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు సాహెరా లక్కాకుల నరేష్, గ్రామపార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుమ్మల కనకయ్య,బిఆర్ఎస్ నాయకులు సతీష్ గౌడ్,సంతోష్ రెడ్డి,మహేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న జర్నలిస్టు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి //షేక్ షాకిర్ //నల్లగొండ జిల్లా// నాగార్జునసాగర్ నియోజకవర్గం//హాలియా మున్సిపాలిటీ//**

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం గోడుమడక(ఇరుకుతండ) గ్రామ వాస్తవ్యులైనటువంటి నేనావత్ లచ్చిరాం -నేనావత్ చంద్రకళ యొక్క చిన్నారులు నేనావత్ భానుప్రియ, నేనావత్ శ్రీ చైతన్య, పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం హాలియాలోని చైతన్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రజాగొంతుక న్యూస్ రిపోర్టర్ షేక్ షాకిర్ ,షేక్ ఫాతిమా, షేక్ అర్మాన్ మాలిక్, పాల్గొన్నారు



# తెలంగాణ ఇచ్చింది.... తెచ్చింది కాంగ్రెస్సే..!

- అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం
- బీఆర్ఎస్ హయంలో కలలు కలలుగానే మిగిలాయి...
- కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటన్నింటిని సాకారం చేస్తాం...
- అవతరణ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్



మన సాక్షి గొంతుక /జూన్ 2 / రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ ఇచ్చింది... తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని, ఈ సందర్భంగా సోనియాగాంధీకి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాజేంద్ర నగర్ నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ అంబేద్కర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్,శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజయ్ యాదవ్ మాట్లాడుతూ.... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వనిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అమృత రెడ్డి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్ తాజ్ బాబా శ్రీకాంత్ యాదవ్ మరియు బొబ్బిలి కృష్ణయ్య మైలారం సులోచన పిట్టల యాదయ్య షంషుద్దీన్ శ్రీధర్ యాదవ్ నజురుద్దీన్ నర్సింగ్ రావు గొంటి ప్రవీణ్ మహమ్మద్ అక్రమ్ భాస్కర్ రెడ్డి నీరటి నరసింహ బండి అర్జున్ యాదవ్ శ్రీధర్ కొంకరాజు రమేష్ శివనాథ్ గౌడ్ బాల్ స్వామి వార్డ్ ప్రెసిడెంట్లు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ విభాగ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలు

గజ్వేల్,మర్కుక్,జూన్02,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తండా కనకయ్య గౌడ్ జాతీయ జెండా ను ఎగురవేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్ మండలంలోని కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఇచ్చిన ఏఐసీసీ అధినేత సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేసి,స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు.సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆంక్షలు నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రము ఇచ్చిందని అమరుల త్యాగంతో ఏర్పాటైన రాష్ట్రాన్ని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మరింత అభివృద్ధి దిశగా వెళుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,గ్రామ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్, సుగుణాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,సత్యనారాయణ, అన్వర్,గణేష్,నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నెండవ వార్డులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గజ్వేల్,జూన్02,మనసాక్షి గొంతుక



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో గల వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత కేసీఆర్ గారిది అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చుడా కేసీఆర్ చచ్చుడా అనే నినాదంతో గట్టి పట్టుదలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. కెసిఆర్ చేసిన సేవలు మరవలేవని గత పది సంవత్సరాల రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గడప కందాయని,భారతదేశం తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని వివిధ పథకాల అమలు చేసిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ జమీల్, వార్డ్ కమిటీ సభ్యులు పాషా, నాగరాజు,బిక్షపతి,సంతోష్, స్వామి,ప్రవీణ్,నదీం, ప్రశాంత్,భశీర్, మోహిన్నిధిన్, అక్బర్,తిరుపతి,నర్సన్న, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జి వై గిరి వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ అభ్యుదయ దివంగత కవి జి వై గిరి 24వ వర్ధంతి సందర్భంగా కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జనగామ అంబేద్కర్ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా వైద్యురాలు శ్రీమతి ప్రీతి దయాల్ పాల్గొని జి వై గిరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలి అన్నారు.ఐక్యవేదిక కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరా చారి మాట్లాడుతూ అభ్యుదయ భావజాలంతో సమాజాన్ని ముందుకు నడిపే సామాజిక రుగ్మతలను తెగ నరికే పదునైన కవిత్వాన్ని రచించిన తెలంగాణ గర్వించదగ్గ గొప్ప కవి జి వై గిరి జయంతిని వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు.వారి కుమారులు జి.కృష్ణ తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ సామాజిక కార్యక్రమాలలో ముందున్నారని వేదిక సభ్యులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అయిల సోమనర్సింహ చారి,లగిశెట్టి ప్రభాకర్,పొట్ట బత్తిని భాస్కర్,చిలుమోజు సాయి కిరణ్,డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,అంబాల శివనాథ్ గౌడ్,నరేంద్రనాథ్,కొట్టే శ్రీలత శ్రీనివాస్,తదితరులు జి వై గిరి చిత్రపటానికి అంజలి ఘటించారు.

# 19వ డివిజన్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాలు

మేడిపల్లి 2 జూన్ (మన సాక్షి గొంతుక)

బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 19వ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బోమ్మక్ విశ్వనాధ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ సామల బుచ్చిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి లు పాల్గోని జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ఇంచార్జ్ బోమ్మక్ విశ్వనాధ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలు.. ఈ నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేసింది. కోట్లాది మందిని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగింది. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాలవారు పాల్గొన్నారన్నారు. ఎంతోమంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ, వారి అంకిత భావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్, నాయకులు తిరుపతి యాదవ్, తాల్కశత్రజ్ఞ, సాయి కిరణ్, స్రవంతి, రాధ, యూత్ నాయకులు పులకండ్ల కీర్తన్ రెడ్డి, ఉప్పరి విజయ్, వినయ్ తదితరులు పాల్గోన్నారు.





## కంగ్టి ఐకెపి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



కంగ్టి, జూన్ 02, మన సాక్షి గోంతుక:-

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ను ఏపిఎం ధనరాజ్ గిరి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐపిఎం మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి సంగీత వెంకటరెడ్డి,ఎంపిడిఓ సత్తయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మహానంద సీసీలు ఐకెపిసి సిబ్బంది తదితరులు ఉన్నారు.





# అంగరంగవైభవంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జిల్లా ప్రగతిపై కలెక్టర్ సందేశం**
**- అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపడం కోసం మనందరి సమిష్టి కృషి అవసరం**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు జిల్లా కలెక్టర్,మెజిస్ట్రేట్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రగతిపై కలెక్టర్ సందేశాన్నిచ్చారు.వారు ప్రసంగిస్తూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకొని,11వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు హాజరైన స్వాతంత్య సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు న్యాయమూర్తులకు, అధికారులకు, అనధికారులకు,పాత్రికేయులకు, కవులకు,కళాకారులకు, ఉద్యమకారులకు,ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు, కార్మికలకు,కర్షకులకు,విద్యార్థినీ విద్యార్థులకు మరియు ప్రజలందరికి హృదయపూర్వక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్వపరిపాలన, సుపరిపాలన కోసం తెలంగాణ ప్రజలు 60 ఏళ్లుగా చేసిన పోరాటం విజయవంతమై జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని,రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపడం కోసం మనందరం సమిష్టి కృషి చేయాల్సిన అవసరం ఉంది.ఆరు దశాబ్దాల పాటు జరిగిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకుంటూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. ఇది మన తెలంగాణ ప్రజలకు గర్వకారణం.జిల్లాలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ,పట్టణ ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధితో సంక్షేమ,అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నాం.సర్కారు వైద్యంలో పెనుమార్పులు తెచ్చాం.ఇంటింటికి త్రాగునీరు, రైతాంగానికి చేసిన మేలు,మహిళా సంక్షేమం,పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి,వ్యవసాయంలో సాధించిన విజయాలు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నాం.జిల్లాలో వచ్చే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడి,పంటలు కలకలలాడుతూ ఉండాలని,రైతులకు మంచి జరిగి ఆర్థికంగా పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నాము.2024 మార్చి నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో జనగామ జిల్లా నుండి 6692 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6569 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లాలో 10551 మంది విద్యార్థులు రాయగా 6594 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రగతి సాధిస్తున్నారు.ఇటీవల శాసనసభ, పార్లమెంటు, శాసనమండలి ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, నిష్పక్షపాతంగా,ప్రశాంత వారతావరణంలో జరుపుకున్నందున ఎంతో సంతోషంగా ఉంది.ఈ ప్రక్రియకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికలో 76.34 శాతం ఓటింగ్ పోల్ అయ్యిందని,దీనికి సహకరించిన అధికారులను, ప్రజలను అభినందిస్తున్నాను.లోక్ సభ ఎన్నికల్లో వరంగల్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న జనగామ జిల్లా ఓటింగ్ శాతం 2019లో 68.26 పోల్ కాగా 2024లో 74.96 ఓటింగ్ శాతం పోల్ అయ్యి 6.6 ఓటింగ్ శాతం పెరగడంపై హర్షం వ్యక్తం చేస్తున్నాను.ఇది సాధించుటకు సహకరించిన ఓటర్లకు,జిల్లా యంత్రాంగానికి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మనందరం కలసికట్టుగా అంకితభావంతో పనిచేసి అమరుల త్యాగాలకు గుర్తింపుని తీసుకొద్దామని ఈ సందర్భంగా కోరుతున్నాను.జిల్లా సమగ్రాభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు,అనధికారులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను.తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ శుభవేళ మీ అందరికీ మరొక్కసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్ పర్సన్



భాగ్యలక్ష్మి, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్,డీసీపీ సీతారాం,ఏసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్,మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున,మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,జనగామ ఆర్డీఓ కొమరయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆశాలు, ఏఎన్ఎంలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారు..

**ఇవి ఎగ్జిట్ పోల్స్ కావు..మోదీ మీడియా పోల్స్..!**
**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొట్టు సుధాకర్**

మన సాక్షి గొంతుక/ ప్రతినిధి బచ్చన్నపేట మండలం



కేంద్రంలో భాజపా రికార్డు స్థాయిలో మూడోసారి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇవి ఎగ్జిట్ పోల్స్ కావని. మోదీ మీడియా పోల్స్ అని మండిపడ్డారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పార్టీ కార్యాచరణ ఎలా ఉండాలనేదానిపై చర్చించడానికి ఇండియా కూటమి సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి 295 సీట్లు సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. బచ్చన్నపేటలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ వ్యాఖ్యలను సమర్థిస్తున్నామని, ఈసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని ఆశ భావం వ్యక్తం చేశారు .సర్వేలు ఎలా ఉన్నా గెలుపు మాత్రం ఇండియా కూటమి దే అని గెలుపు దిమా వ్యక్తం చేశారు.

## కతేరసాల గ్రామంలో మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్



మన సాక్షి గొంతుక జూన్ 2(చెన్నూర్)

మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కత్తెరసాల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్చించిన చెన్నూర్ పీసీసీ సభ్యులు నూకల రమేష్ మల్లికార్జున స్వామి వారికి మొక్కులు అప్పచెప్పి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కత్తెరసాల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్చించిన నూకల రమేష్ మల్లికార్జున స్వామి వారికి మొక్కులు అప్పచెప్పి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్,నాయకులు సోదరి రాజబాపు,శ్రీనివాస్,సాయి,రాజేష్,ప్రేమ్ చంద్,సంజయ్,రాజబాపు, దునే పోచం,తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



మన సాక్షి గొంతుక జూన్ 02(చెన్నూర్)

మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ ఆధ్వర్యంలో చెన్నూరు మండల కార్యవర్గం ఎన్నిక కాగా, చెన్నూరు మండలాధ్యక్షుడుగా సాట్లపల్లి శ్రీధర్ పటేల్, ఉపాధ్యక్షుడిగా బొడ్డు రాకేష్, ప్రధాన కార్యదర్శిగా తడకల మహేష్, సహాయ కార్యదర్శిగా అతిరరాజు శ్రావణ్ ఎన్నికైనట్లు సాట్లపల్లి శ్రీధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తన భాద్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మున్నూరు కాపు సమాజిక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీధర్ పేర్కొన్నారు.

# రెండు రోజుల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగరడం ఖాయం

### తనేదర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు మాజీ అధ్యక్షులు శంకర్ గౌడ్



గజ్వేల్,జూన్02,మనసాక్షి గొంతుక

రెండు రోజుల్లో ఎంపి ఎన్నికల ఫలితాల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ పార్టీ కంచుకోట అని నిరూపిస్తామని తానేధర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంజనేయులు,మాజీ అధ్యక్షుడు గొల్లపల్లి శంకర్ గౌడ్,అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల్లో వచ్చే పార్లమెంట్ ఫలితాల్లో మెదక్ గడ్డమీద వెంకట్రాం రెడ్డి అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు.రాజీలేని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు గత పదేళ్లలో తెలంగాణ ఖ్యాతిని దేశంలోనే మొదటి స్థానంగా గా నిలిపే దిశలో అన్ని రంగాల్లో అభి వృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు గులాబీ అధినేత కేసీఆర్ అని కొనియాడారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకారం అందించకున్నా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా తెలంగాణలో అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కెసిఆర్ కొనసాగించి రాష్ట్రంలో ఒక బలమైన ఆర్థిక సామాజిక పునాదిని వేశారని తెలిపారు.రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో రైతును,వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని పని చేసి వరి పంట ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువచ్చిన ఘనత మన గులాబి అధినేత కేసీఆర్ ది అన్నారు. ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటు కరెంట్,అటు సాగునీళ్లు ఇవ్వకుండా పంటలను ఎండబెతుందని మండిపడ్డారు. ప్రభుత్వానికి ముందుచూపు పట్టింపులేని కారణంగా కరువు పరిస్థితులు అలుముకున్నాయని ఎద్దేవా చేశారు.100 అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వంద రోజులు ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చి,వరి పండించే రైతులకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు ఎన్నికల కోడ్ వచ్చిందని మాయమాటలు చెబుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అడుగుపెట్టగానే కరువు వచ్చిందన్నారు.ఒక్క ఉద్యోగ పరీక్ష నిర్వహించకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు అని అన్నారు.కెసిఆర్ హయాంలోని ఇంటింటికిమంచి నీళ్ళు, కేసీఆర్ కిట్,కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, చెరువు కుంటలు బాగు చేయడం జరిగిందని,రైతు బంధు,రైతు బీమా ద్వారా రైతులను అదుకున్నది కేసీఆర్ కాదా అని ఆయన ప్రశ్నించారు.

## మంచిర్యాల యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రేవెల్లి శ్రీకాంత్



మన సాక్షి గొంతుక జూన్ 02(చెన్నూర్)

తెలంగాణ రాష్ట్ర మంచిర్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నటువంటి యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బి. వి శ్రీనివాస్ గారు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి గారు, పార్లమెంట్ ఇంచార్జ్ మజీద్ ఖాన్ గారు, జిల్లా అధ్యక్షుడు తాళ్ల సంపత్ రెడ్డి గారు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పదవి రావడానికి సహకరించిన మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ గారు, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు, చెన్నూరు శాసనసభ్యులు వివేక్ గారు, బెల్లంపల్లి శాసనసభ్యులు వినోద్ గారు, నాకు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన చెన్నూరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అని వారు తెలిపారు.

## శంషాబాద్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిసిపి నారాయణ రెడ్డి



మన సాక్షి గొంతుక /జూన్ 02/రాజేంద్ర నగర్

శంషాబాద్ పోలీస్ డీసీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు , సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుయజేసి,శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని డీసీపీ నారాయణ రెడ్డి కోరారు. అనంతరం, పోలీస్ సిబ్బంది మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ రామ్. ఏసిపి కె ఎస్ రావు. సీఐ బాలరాజ్. ట్రాఫిక్ సిఐ. కే రాజు ఎస్సై మోతిలాల్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆనంద ఉత్సవాలతో ఘనంగా జరుపుకున్న, తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

ఘట్కేసర్ 2 జూన్ (మన సాక్షి గొంతుక)





కుటుంబ దొరల పాలనలో దశాబ్ది కాలం దగాపడ్డ తెలంగాణ ప్రజలు... ఇప్పుడు ప్రజాపాలనతో జనం గుండెల్లో ఆనంద ఉత్సవాలతో, ఘనంగా జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్దికాల పండుగ కార్యక్రమంలో భాగంగా, మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, ఘనపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు వేముల పెద్దరాజు గౌడ్ ఆధ్వర్యంలో, ఘనపురం పవర్ గ్రీడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ విచ్చేసి, మహాత్మా గాంధీ పటానికి పూలమాలలు వేసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన త్యాగధనులకు ముందుగా అంజలి ఘటించిన పిదప, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతు... ఈరోజు నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం చిరకాల స్వప్నం అమరవీరుల త్యాగఫలతం అందరి ఆకాంక్షలను సోనియమ్మ నిజం చేసిన తరుణం ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిజమైన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ... తెలంగాణలో యువకుల బలిదానాల్ని చూసి చలించిన ఆనాటి యూపీఏ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో, గత ప్రభుత్యం ప్రజల ఆకాంక్షల నెరవేర్చకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆస్తులను, దుర్వినియోగం చేసి విధ్వంసానికి పాల్పడిందని, అసలు నిజాలు తెలుసుకున్న తెలంగాణ ప్రజలు, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గుర్తించి, అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లే పార్టీ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, ప్రజల ఆకాంక్షల నెరవేర్చడం కోసం నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దిశగా ముందడుగు వేస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమలలో టీం రేవంతన్న రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ బాలగోన వెంకటేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇట్యల బాలకృష్ణారెడ్డి, పోచారం మున్సిపల్ సీనియర్ నాయకులు మెట్టు నరసింహారెడ్డి, బద్దం నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్లు నానావత్ రూప్ సింగ్ నాయక్, వేముల మమత మహేష్ గౌడ్, బద్దం గోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల అనిత, ఘట్కేసర్ మండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పైళ్ల లత రెడ్డి, ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల గోవర్ధన్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టి సెల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్, మాజీ వార్డు సభ్యులు వేముల శంకర్ గౌడ్, పోచారం మున్సిపల్ నాయకులు మల్ల ప్రవీణ్, ఎర్ర రాజు, సుధాకర్ నాయక్, పోలు నరేష్ గౌడ్, పల్లపు రమేష్, దేవేందర్ ముదిరాజ్, వరికుప్పల వెంకటేష్, ఈగ కృష్ణ, నాగరాజు గౌడ్ మహిళా నాయకురాలు, ఎర్ర మాధవి, వంగల లక్ష్మి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు...

### మానవత్వ దృక్పథం చాటిన ప్రజా గొంతుక రిపోర్టర్ విఠల్... పదవ తరగతి పాస్ అయినా విద్యార్థులకు అభినందించి షీల్డ్ పంపిణీ...



మన సాక్షి/గొంతుక/కూకట్పల్లి..

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం ప్రజా గొంతుక రిపోర్టర్ విఠల్. తనమానవత్వ దృక్పథం చాటాడు.పదవ తరగతి పాస్ అయి విద్యార్థుల ఉజ్వాలవైన భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు అభినందించి షీల్డ్ పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తానని హనుమాన్ నగర్ వెల్ఫేర్ ప్రధాన కార్యదర్శి బి.విఠల్.విరేష్.అసోసియేషన్ తరపున హనుమాన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సలహాదారులు టీ. నర్సింహులు. కషిమ్ యాదవ్. మ్ శ్రీను. మందుల శివ కుమార్. మల్లికార్జున రెడ్డి. శైలజ.సుకన్య మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.